అక్షర గళం దినపత్రికకు విలేకరులు,
డీ న్యూస్ చానల్‌కూ రిపోర్టర్లు కావలెను

తెలంగాణలోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గాలకు ఇంచార్జులు, మండలాల వారిగా విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు ఈ కింది ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

ఫోన్ : 9908293393

కావాల్సిన కేంద్రాలు

రంగారెడ్డి జిల్లా
షాద్ నగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కొత్తూరు, కందుకూరు, హయత్ నగర్, శంషాబాద్, చేవెళ్ల, శంకర్ పల్లి, మోహినాబాద్, షాబాద్, కొందుర్గు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మాల్, మంచాల, తుర్కయంజాల్, ఆదిభట్ల, బాలాపూర్

వికారాబాద్ జిల్లా
వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్

నాగర్ కర్నూల్ జిల్లా
కల్వకుర్తి, వంగూరు, ఉర్కొండ, మిడ్జిల్, చారకొండ, అచ్చంపేట, నాగర్ కర్నూల్, కొల్లాపూర్

9908293393



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదివారం, అక్టోబర్ 6, 2024

హైదరాబాద్ రంగారెడ్డి - మేడ్చల్

పేజీలు 5



# కాలకేయ ముఠాలా మారారు: సీఎం రేవంత్

**రాష్ట్ర ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా అడ్డుపడుతున్నారు**

**బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపాటు**

**వారి ఫామ్‌హౌస్‌ల కోసం మూసీ వాసులను కవచంగా వాడుకుంటున్నారు..**

**ప్రజల ఆస్తి తగ్గుతుంటే.. మీ ఆస్తులెలా పెరిగాయి?**

**మూసీ నిర్వాసితులను అనాథలను చేయం.. అండగా ఉంటాం..**

**వారికి అంబర్‌పేట పోలీస్ అకాడమీ, మలక్‌పేట రేస్‌కోర్స్ స్థలాల్లో ఇళ్లు కట్టిస్తాం**

గన్‌ఫౌండ్రీ (హైదరాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి చేసేందుకు ఏ కార్యక్రమం చేపట్టినా కొయిదురు కాలకేయ ముఠాలా అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. వాళ్లు గత పదేళ్లులో వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకుంటే.. నిరుపేద ప్రజలు మాత్రం మురుగునీరు, కలుషిత వాతావరణంలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మూసీ నిర్వాసితులకు అన్నివిధాలుయిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ప్రభుుత్వం ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను నిర్వహించారు. సీఎం రేవంత్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "ప్రజాప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందే తప్ప అన్యాయం చేయబోదు. కొందరు వ్యక్తులు తమ ఫామ్‌హౌజ్‌లను రక్షించుకోవడం కోసం మూసీ నిర్వాసితులను ఒక రక్షణ కవచంలా వాడుకుంటున్నారు. వారి కుట్రలను అర్థం చేసుకోవాలి. మూసీ నిర్వాసితులను ప్రభుత్వం అనాథలను చేయదు. వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదే. మూసీ రివర్, బఫర్ జోన్లలో ఉన్న నిరుపేదలను ప్రభుత్వం ఆదుకుంటుంది. పేదలకు మేలు చేసే విషయంలో విపక్ష నేతలతో సహా ఒక కమిటీ వేస్తాం. పేదలకు మేలు జరిగేలా తగు సూచనలు చేయాలి. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సచివాలయానికి రావాలి. వారితోపాటు నేను, డిప్యూటీ సీఎం, అధికారులు కూర్చుందాం. మూసీ ప్రణాళికలపై చర్చిద్దాం. ప్రజలకు ఇళ్లు ఇస్తే మేలు జరుగుతుందా? లేక డబ్బులిస్తే మేలు జరుగుతుందా అనే విషయాలపై ఆలోచిద్దాం.

**మూసీని కాపాడుకోవాలి..**

మూసీ నది, చెరువులు, కుంటలు చివరకు నాలాలను సైతం ఆక్రమించారు. ఇలాగే వదిలేస్తూ.. మూసీ నదిని మూసేద్దామా? 1908లో వరదలు వచ్చినప్పుడు జరిగిన విపత్తు వంటివి పునరావృతం కావొద్దంటే మూసీని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. గుజరాత్‌లో సబర్మతి నదిని నరేంద్ర మోదీ ప్రక్షాళన చేస్తే చప్పట్లు కొట్టిన బీజేపీ నాయకులు.. మూసీ ప్రక్షాళన అంటే మాత్రం ఎందుకు సహకరించడం లేదు?

**ఆస్తుల లెక్కలు చూద్దామా?**

తెలంగాణ ప్రజల ఆస్తులు తగ్గుతుంటే.. గత ప్రభుత్వంలోని వారి ఆస్తులు ఎలా పెరిగాయి? 2004లో కేసీఆర్, 2005లో హరీశ్‌రావుల ఎన్నికల అఫిడవిట్ల నుంచి.. ఇప్పటి వాళ్ల

(మిగతా 2వ పేజీలో)



# 4 కార్పొరేషన్లుగా గ్రేటర్

పేర్లతో పాటు సరిహద్దుల ఖరారుపై కసరత్తు

ట్రైసిటీస్‌కు తోడుగా 'శంషాబాద్'?

కార్పొరేషన్‌గా ఏర్పాటుకు పరిశీలన

సిటీబ్యూరో: గ్రేటర్ హైదరాబాద్ పరిధి విస్తరిం చి, నాలుగు ముక్కలు కానున్నది. ఔటర్ రింగు రోడ్డును సరిహద్దుగా చేసుకొని ఏర్పాటు చేయనున్న హైదరాబాద్ మహానగరాన్ని పరిపాలనా సౌలభ్యం, నిధుల లభ్యతకోసం ఒకటే కార్పొరేషన్ కాకుండా ఒకేసారి 4 కార్పొరేషన్లుగా ఏర్పా టు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న ది. ఓఆర్ఆర్ లోపల ప్రస్తుతం జీహెచ్ఎంసీతో పాటు శివారు ప్రాంతాల్లో ఏడు మున్సిపల్ కా ర్పొరేషన్లు, 30 మున్సిపాలిటీలను కలిపి కొత్తగా 4 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు చే యాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఇప్పటికే కసర త్తు ప్రారంభించింది. ఓఆర్ఆర్ లోపల ఉన్న గ్రామ పంచాయతీలను సైతం పక్కనే ఉన్న ము న్సిపాలిటీల్లో విలీనం చేయడంతో ఈ ప్రక్రియ మరింత

(మిగతా 2వ పేజీలో)



## కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద మైనింగ్ వ్యాపారి కథల్ కిడ్నాప్ యత్నం

:: కేసు నమోదు చేసిన పోలీసులు

3

## 108లో ప్రసవాలు-తల్లులు బిడ్డల క్షేమం

ఒకే రాత్రి అంబులెన్స్‌లో 3 సాధారణ కాన్పులు

108 సిబ్బందికి అభినందించిన వైద్యాధికారులు



2

# తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతిరూపం

**- తీరొక్క పూలతో సంబరాలు**

**- జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు**





**ఆమనగల్లు, అక్టోబర్ 05 (అక్షరగళం) :** తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ పండుగ అని ప్రముఖ సంఘ సేవకర్త పాపిశెట్టి శ్వేతా రాము అన్నారు. రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలను పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు ఆడిపాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాపిశెట్టి శ్వేతా రాము మాట్లాడుతూ.. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను నిర్వహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు, అధ్యాపకులు కృష్ణయ్య, వెంకటయ్య, జైపాల్, పర్వతాలు, లక్ష్మన్న, విష్ణు, రవి, అలివేలు, నాగమణి, సంతోష్ కుమార్, బోధనేతర సిబ్బంది శేఖర్, కిరణ్ రాజు, వేణు సుశీలమ్మ పాల్గొన్నారు.

# జామా మస్జిద్ ఆస్తుల లెక్క పత్రాలు అందివ్వాలని వినతి



**ఆమనగల్లు, అక్టోబర్ 05 (అక్షర గళం) :** ఆమనగల్లు పట్టణంలోని అతి పురాతనమైన జామా మస్జీద్ (మస్జీద్ కుతుబ్ షాహీ)కి చెందిన ఆస్తులకు సంబంధించి లెక్కపత్రాలను బాధ్యులకు అందించిన మరుక్షణమే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని కోరుతూ పట్టణానికి చెందిన ముస్లింలు జామ మస్జిద్ ఇమామ్ అబ్దుల్ వహీద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మజీద్ కు సంబంధించి హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి పక్కన విలువైన దుకాణ సముదాయాలు కలిగి ఉన్నాయని దీనికి సంబంధించి గత కొంతకాలంగా కొంతమంది వ్యక్తులు అద్దెకు తీసుకొని సమయానికి అద్దె చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. అదేవిధంగా మస్జిద్ కమిటీ నూతన కార్యవర్గాన్ని మజీద్ కు సంబంధించి, దుకాణ సముదాయాలకు లెక్క పత్రాలు పూర్తిగా అందించిన వెంటనే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎండి జహంగీర్, అబ్దుల్ ఖాదర్ ఖాద్రి, షేక్ అలీ, షేక్ మహమూద్, షేక్ హమీద్, అబ్దుల్ ఖాదర్, ఎం ఏ ఖలీల్, రహీం, కరీం, అబ్దుల్ పాషా, వహీద్, అబ్దుల్ వహీద్, సాదిక్, మహబూబ్ అలీ, జలాల్, అబ్దుల్ రఫీ, సమీవుల్లా, జహంగీర్, జావిద్ తదితరులు ఉన్నారు.

# 108లో ప్రసవాలు-తల్లులు బిడ్డల క్షేమం

**ఒకే రాత్రి అంబులెన్స్ లో మూడు సాధారణ కాన్పులు**

**108 సిబ్బందికి అభినందించిన వైద్యాధికారులు**







**ఆమనగల్లు, అక్టోబర్ 05 (అక్షరగళం) :** 108 అంబులెన్స్ సిబ్బంది ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని సకాలంలో ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు కాపాడటమే కాదు పురిటి నొప్పులతో ఉన్న గర్భవతికి కాన్పు కూడా చేసి పసిగుడ్డుకు లోకాన్ని కూడా చూపించడంతో మానవత్వాన్ని చాటారు. ఆమనగల్లుకు చెందిన ప్రేమలత పురిటి నొప్పులు రావడంతో ఆమె కుటుంబీకులు 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. అంబులెన్స్లో ఎక్కించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసువెళ్తున్న క్రమంలో నొప్పులు తీవ్ర కావడంతో అంబులెన్స్లోనే నార్మల్ డెలవరీ చేశారు. ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఆ తర్వాత తల్లీబిడ్డలను చికిత్స నిమిత్తం కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా విఠయిపల్లికి చెందిన దివ్య పురటి నొప్పులు ఉండటంతో హైదరాబాద్ తీసుకెళ్తుండగా కందుకూరు దగ్గర ఒక బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలను కందుకూరు పి.ఎచ్.సి హాస్పిటల్ చేర్పించారు. అలాగే కడ్తాల మండలం గానుగుమర్ల తండాకు చెందిన అఖిల పడినప్పుడు బాధపడుతుండగా హైదరాబాద్ లోని కోటి హాస్పిటల్ వెళుతుంటే మార్గమధ్యలో మగ బిడ్డకు అంబులెన్స్ లో జన్మనిచ్చింది. ఈ మేరకు ఈఎంటి రమేష్, పైలెట్ చంద్రశేఖర్ లను ఆయా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాలకేయ ముఠాలా మారారు: సీఎం రేవంత్

ఆస్తుల వివరాలను చూద్దామా. కొందరు సోషల్ మీడియాతో అధికారంలోకి రావాలని కలలు కంటున్నారు. కానీ సోషల్ మీడియాతో అధికారంలోకి రావడం ఏమోగానీ.. చర్లపల్లి జైలుకు వెళ్లడం మాత్రం ఖాయం.

**నిర్వాసితులకు మలక్‌పేట, అంబర్‌పేటల్లో ఇళ్లు**

మూసీ నిర్వాసితులకు మంచి జీవితాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మలక్‌పేట్‌లో ఉన్న రేస్‌కోర్స్, అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీలను హైదరాబాద్ శివార్లకు తరలిస్తాం. ఈ ప్రాంతాల్లో మూసీ నిర్వాసితులకు ఇళ్లు కట్టిద్దాం. కేటీఆర్, హరీశ్‌రావులకు నిజంగా పేదలపై ప్రేమ ఉంటే.. వారికి ఉన్న వందల ఎకరాల ఫామ్‌హౌజ్‌ల నుంచి కొన్ని ఎకరాలను నిరుపేదలకు పంచి ఇవ్వాలి. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో రూ.1,500 కోట్లు ఉన్నాయి. అందులో నుంచి రూ.500 కోట్లు పేదలకు ఇవ్వొచ్చుకదా! బీఆర్ఎస్ హయాంలో కేవలం రూ.17 వేలకోట్లు రుణమాఫీ చేస్తే మేం నెల రోజుల్లోనే రూ.18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం. రైతులెవరూ రోడ్ల మీదికి రావొద్దు. ఏవైనా సమస్యలుంటే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే సమస్య తీరిపోతుంది..”అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**‘కాకా’ఆశయాలను కొనసాగిస్తాం**

తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అతి కొద్ది మందిలో కాకా వెంకటస్వామి ఒకరని సీఎం రేవంత్ కొనియాడారు. కాకా పేదల మనిషని, 80 వేల మందికిపైగా నిరుపేదలకు ఇళ్లు ఇప్పించిన, సింగరేణి సంస్థను కాపాడి కార్మికులకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి ఆయన అని చెప్పారు. గత ప్రభుత్వం కాకా జయంతిని అధికారికంగా జరపకుండా విస్మరించిందని విమర్శించారు. తాము కాకా ఆశయాలను కొనసాగిస్తామన్నారు. బలమైన లక్ష్యాలు ఉంటే పేదరికం, కులం అడ్డంకులు కావని కాకా నిరూపించారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనంతరం జి.వెంకటస్వామిపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, నాగరాజు, ఎమ్మెల్సీ కోదండరామ్, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, మల్లురవి, గడ్డం వంశీకృష్ణ, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 4 కార్పొరేషన్లుగా గ్రేటర్

వేగం పుంజుకున్నది. సుమారు 51 గ్రామపంచాయతీలను విలీనం చేసినట్లు ప్రభు త్వం ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తు తం జీహెచ్ఎంసీ పదవీకాలంతో పాటు శివారు ప్రాంతాల్లోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీలకు ఈ ఏడాది చివరి వరకు గడువు ఉండటంతో ఈ లోపే గ్రేటర్ హైదరాబాద్‌ను ఎన్ని భాగాలు చేయాలో నిర్ణయించనున్నారు. ఇదే విషయమే ఇటీవల మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌ను 4 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తామని, నలుగురు మేయర్లు వస్తారని ప్రకటించడంతో మరింత స్పష్టత వచ్చింది.

# కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద మైనింగ్ వ్యాపారి కథల్ కిడ్నాఫ్ యత్నం

## కేసు నమోదు చేసిన పోలీసులు



కడ్తాల్,అక్షరగళం : వ్యాపారిపై దాడి చేసి, కిడ్నాప్ నకు యత్నించిన ఘటన శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద చోటు చేసు కుంది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాలు.. వనపర్తి జిల్లా పానల్ మండలం రేమద్దుల గ్రామానికి చెం దిన మైనింగ్ వ్యాపారి పిట్ల కతల్.. నగరంలోని కొండాపూర్లో నివాసం ఉంటున్నాడు. ఓ కేసు నిమిత్తం అతని కుమారుడు శ్యామ్కుమార్, డ్రైవర్ విజయ్, మరోవ్యక్తి ఒంటి పులిబాబుతో కలిసి ఉదయం వెల్దండ పీఎసు వెళ్లారు. స్టేషన్లో పని ముగించు కుని హైదరాబాద్ వెళ్తుండగా కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద నలుగురు వ్యక్తులు వీరి వాహనాన్ని ఆపి రాళ్లతో దాడి చేశారు. ముందు సీట్లో కూర్చుని ఉన్న కతలు బయటకు లాగి కర్రలతో దాడి చేశారు. అనంతరం బలవంతంగా అతన్ని కారులో ఎక్కించుకుని ఆమనగల్లు వైపు తీసుకెళ్లారు. ఆతర్వాత వెల్దండ సమీపం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యాపారిలోని ఎన్నం హాస్పిటల్ వద్ద వదిలేసి





పరారయ్యారు. బద్రియాదవ్, నిజాంతో పాటు మరో ఇద్దరు ఈ దాడికి పాల్పడినట్లు తెలిసింది. కతల్ కుమారుడు శ్యామ్కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# మ్యాన్‌హోల్ పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి



శేరిలింగంపల్లి, అక్టోబర్ 05, (అక్షరగళం) : మ్యాన్ హోల్ పున రుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గావధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎఎస్ రాజు నగర్ కాలనీ లో అకస్మాత్తుగా మ్యాన్ హోల్ కుంగి పోవడం వలన అక్కడ జరుగుతున్న పునరుద్ధరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మ్యాన్ హోల్ అకస్మాత్తుగా కుంగి పోవడం వలన సమస్య ఏర్పడినది, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలన్నారు. వాహన దారులకు, పాదచారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మ్యాన్ హోల్ వైపు వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, బారికేడ్లు ఏర్పటు చేసి త్వరి తగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు రోడ్డు ను అందుబాటులో కి తీసు కురావాలని,రోడ్డు పై మ్యాన్ హోల్ మరమత్తులు చేపట్టి,రోడ్డు పునరు ద్ధరణ చర్యలు తీసుకొని, రోడ్డు పై వాహనాల రాకపోకలు సాఫీగా సాగేల చర్యలను తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియ చేసారు. మళ్ళీ ఇలాంటివి పునరావృతం కాకుండా చూడలని అధికారు లకు తెలియజేశారు. మ్యాన్ హోల్ పునరుద్ధరణ పనులపై ఎమ్మెల్యే గాంధీ పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది ,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్ రావు, ప్రసాద్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 05, (అక్షరగళం) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల ను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ అన్నారు. శనివారం ఏఐటీయూసీ ఎన్ఎమ్ సీ అధ్యక్షులు ఆశి యాదయ్య ఆధ్వర్యంలో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న కార్మికులకు అనేక సమస్యలు వున్నాయన్నారు. వారికీ ప్రతి నెల 7వ తేదీన లోపు పడవలసిన జీతాలు నెల చివరి వరకు కూడా పడటం లేదని గుర్తుచేశారు. ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు వెయ్యాలని అన్నారు. అలాగే ప్రతి నెల ఇచ్చే చెప్పులు ఇవ్వడం లేదు అని, అలాగే నూనె, సబ్బులో నాణ్యత లేదు అని అన్నారు. ప్రతి సంవత్సరం వర్ష కాలం ఇచ్చే రెన్ కోట్లు ఈ సంవత్సరం వర్ష కాలం వెళ్ళిపోయినా ఇంత వరకు రెన్ కోట్లు ఇవ్వలేదు అని అన్నారు. కార్మికులు ప్రతి రోజు పని చేయడం వల్ల వారి చేతి వేలు ముద్రలు చెరిగి పోయి బయోమెట్రిక్ మెషిన్లో వేలి ముద్రలు పడటం లేదు. బయోమెట్రిక్ పద్ధతి కాకుండా



పాత పద్ధతులో హాజరు వేయాలని డిమైండు చేశారు. కార్మికులకు ప్రతి వారం రోజులకు ఒక రోజు చొప్పున నెలకు నాలుగు రోజులు సెలవలు ఇవ్వాలని డిమైండు చేశారు. అలాగే గణపతి , దుర్గమాత మండపల వద్ద పని చేసిన కార్మికులకు అదనపు జీతం చెలించాలని అన్నారు. అలాగే ఈ నెల జీతంలో బయోమెట్రిక్ మెషిన్ వల్ల జరిగిన అవకతవకలను సరి చేసి అందరికి జీతం చెల్లించాలని డిమైండు చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, నాయకులు సర్సమ్మ, భాగ్యమ్మ, అనసూయ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# భాగ్యరథి డిగ్రీ కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 05, (అక్షరగళం) : బతుకమ్మ ఉత్స వాలను పురస్కరించుకుని శనివారం చింతల్లోని భాగ్యరథి డిగ్రీ కాలేజీ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినులు సంప్ర దాయ లంగా ఓణీలో అందంగా అలంకరించుకొని బతుకమ్మ వేడుక లను కళాశాల ప్రాంగణంలో జరుపుకున్నారు. వారు పూలకోనల చుట్టూ ఆడుతూ, జానపద గీతాలను పాడుతూ సంబరాలు జరుపు కున్నారు. కళాశాల ప్రాంగణం వర్ణరంజితంగా , ఉత్తేజకరంగా కని పించింది. ఈ కార్యక్రమానికి అకాడమిక్ డైరెక్టర్ నల్ల జయ శంకర్ గౌడ్ , కళాశాల ప్రిన్సిపాల్ , డైరెక్టర్ చల్లా గోవింద రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇతర అధ్యాపకులు , విద్యార్థులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబురాలు

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 05, (అక్షరగళం) : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా నిలిచిన బతుకమ్మ పండుగను శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ, వైద్య శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ హాజరయ్యారు. కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి డిఆర్ఓ బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో ఆనందోత్సహాలతో బతుకమ్మ ఆడారు.



# బిఆర్ఎస్‌భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కూకట్‌పల్లి,అక్టోబర్ 05, (అక్షరగళం) : బతుకమ్మ పండుగ సం దర్భంగా బిఆర్ఎస్ భవన్ లో బతుకమ్మ వేడుకలు శనివారం ఘన ంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ ఎమ్మె ల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, గొంగిడి సునీత, వివేకానందనగర్ డివిజ న్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, తోటి కార్పొ రేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ ఇంత గొప్పగా ఆడుతున్నారంటే దానికి కారణం ఎమ్మెల్సీ కల్వకు ంట్ల కవిత అని అన్నారు. ఉద్యమం అప్పటి నుంచి కూడా ఈ బ తుకమ్మని తెలంగాణ అంతట ఉన్న ప్రజలకి వివరించి మేలుకొలుపి ఈరోజు తెలంగాణలో కాకుండా ప్రపంచ స్థాయిలో బతుకమ్మని తీసుకపోవడంలో కవిత కే సాధ్యమైందన్నారు. కొన్ని పరిస్థితుల వలన ఆరోగ్యం సరిగా లేక వేడుక రాలేకపోయినందుకు మేమందరం కూడా ఎంతో బాధపడుతున్నామన్నారు. రాబోయే బతుకమ్మ వేడుకలలో ఆరోగ్యం సహకరించి పాల్గొంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి రెడ్డి, స్వప్న, శైలజ, అనిత తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ శంబీపూర్‌కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 05, (అక్షరగళం) :** బిఆర్ఎస్ యూ త్ నాయకులు, కౌన్సిలర్ శంబీపూర్ కృష్ణ జన్మదినం సందర్బంగా బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు మల్లారెడ్డి, వీరేష్, రమేష్ రెడ్డి, ప్రభు వున్నారు



## ఘనంగా కాక జయంతి వేడుకలు: చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, అక్టోబర్ 05, (అక్షరగళం) :** స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి కాకా 95వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి కాక చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ... పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదలకు నిలువ నీడను కల్పించి వారి జీవితాలలో వెలుగును నింపిన మహనీయులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, పురపాలక మేనేజర్ కే. చంద్రశేఖర్, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రేపు తహశీల్దార్ కార్యాలయ భవనం ప్రారంభం

**కడ్తాల్, అక్టోబర్ 05 (అక్షరగళం) :** కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ నూతన కార్యాలయ భవనం సోమవారం ప్రారంభించేందుకు రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్యాలయం ప్రారంభించేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.



# దమ్మాయిగూడ లో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు

## చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర, అక్టోబర్ 05, (అక్షరగళం) :** మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతిని పురస్కరించుకొని దమ్మాయిగూడ పురపాలక సంఘం కార్యాలయం ప్రాంగణంలో శనివారం చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జి. వెంకటస్వామి కాకా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి కృషి ఎంతో ఉందని అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి ప్రత్యక్షంగా, పరోక్షంగా కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, పురపాలక కమిషనర్ ఎ. నాగమణి, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేపీహెచ్బీలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**కూకట్ పల్లి, అక్టోబర్ 05, (అక్షరగళం) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేపీహెచ్ బీ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ కాలనీలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఆయన సతిమణి శేరి మమతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నృత్య కళాకారులకు ప్రోత్సహకాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జార్జ్, హార్బర్, రాజేష్ గౌడ్, లక్ష్మి, రేష్మ, మేకల మైకల్, ప్రవీణ్ కుమార్, నలినీ కాంత్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీకాంత్ గుప్తా, లక్ష్మీనారాయణ, రామకృష్ణారెడ్డి, ఆర్కే మనీ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం

**కడ్తాల్, అక్టోబర్ 05 (అక్షరగళం) :** కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఇస్లావత్ మోతి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. శనివారం విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే గానుగు మర్ల తండా కు చేరుకొని మోతీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మోతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి మోతి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, మాజీ వార్డు సభ్యులు శ్రీను, భీమన్, చందు, నాయకులు సూర్య, కిషన్, రవి, మహేష్, చందర్, అంజి, జగన్, దేవుల, లక్ష్మణ్, నవీన్, దేశీయ, బాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మైసిగండిలో కొనసాగుతున్న దుర్గామాత ఉత్సవాలు





**కడ్తాల్, అక్టోబర్ 05 (అక్షరగళం) :** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. స్థానికంగా శివాలయ, రామాలయ దేవస్థానంలో గాయత్రీ దేవిగా అమ్మవారు బక్తులకు దర్శనమిచ్చారు. నేడు భవానీదేవి, 7న లలితా త్రిపుర సుందరిదేవి, 8న మహాలక్ష్మీదేవి, 9న సరస్వతిదేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసుర మర్దిని, 12న శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## డిసిసి అధికార ప్రతినిధి - గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



**కడ్తాల్, అక్టోబర్ 05 (అక్షరగళం) :** కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు బీఖ్యా నాయక్, చేగూరి వెంకటేష్, జహంగీర్, హన్మ నాయక్ తో కలసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్, హరీష్ రావు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులకు అధికారం లేదనే అక్కుస్సుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనపై మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిరాధారణమైన ఆరోపణలు చేస్తు రైతులపై కపటప్రేమ చూపిస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకొని ఒక లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. అదేవిధంగా ఇచ్చిన హామీలు చాలావరకు నెరవేర్చకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా సరిగా పేదలకు అందలేదనే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఐకమత్యంతో సాగనంపడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోని ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా, 500 రూపాయలకు సిలిండర్ గ్యాస్, వడ్లకు 500 బొనస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు బిల్ మరియు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మిగతా రైతులందరికీ త్వరలోనే రెండు లక్షలు మరియు రెండు లక్షలకు పైగా ఉన్నా రుణమాఫీ మొత్తం పూర్తి చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ యొక్క రైతులందరికీ బ్యాంకులలో పేర్లు సవరణల వల్ల, మరియు కుటుంబ నిర్ధారణ వల్ల మాఫీ కాలేదని అన్నారు. ఈ య్యొక్క అంశాలని రైతులందరూ అర్థం చేసుకున్నారని, కానీ వారందరినీ రెచ్చగొట్టి కాలం గడుపుతున్నారని విమర్శించారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కష్టమైనా సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తామని తెలిపారు. ఖచ్చితంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామని రైతులు అధైర్య పడొద్దని కోరారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రూ.25 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. మరో 25 వేల కోట్లు రైతుల ఖాతాలోకి రావాల్సినవి ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని, ఇదీ ప్రజాపాలనతో ప్రజలతో భాగస్వామ్యంతో వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఈరెడ్డి యాదగిరి రెడ్డి, మంకీ మహేష్, క్యామ రాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కర్రోళ్ల రమేష్, మోగిళ్ల మహేష్, గండికోట మహేందర్, ఏరోళ్ళ మహేష్, మధు, విజేందర్ మరియు తదితరులు ఉన్నారు.

# అమ్మవారి వైభవం.. భక్తుల పరవశం





**ఆమనగల్లు, అక్టోబర్ 05 (అక్షరగళం) :** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. పలు ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అన్నపూర్ణదేవి, లలిత త్రిపుర సుందరిగా వివిధ రూపాల్లో అమ్మవారు శనివారం ఆయా చోట్ల దర్శనమిచ్చారు. అనంతరం నైవేద్యం సమర్పించి భక్తిని చాటుకున్నారు. మండల వ్యాప్తంగా మండపాల్లో కొలువైన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అన్నపూర్ణదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. జాతీయ బీసీ మాజీ కమిషన్ మెంబెర్ తల్లోజు ఆచారి ముఖ్య అతిథులుగా పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ఆచారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మెన్ గుర్రం కేశవులు, రామ్ రెడ్డి మరియు అర్చకులు శ్రీనయ్య శర్మ, గిరి శర్మ, ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్, ఆర్యవైశ్య నాయకులు బిక్కుమాండ్ల నర్సింహా, పాపిశెట్టి రాము, కృష్ణయ్య, రమేష్, సిద్ధు, బొజ్జ నర్సింహా, జూలూరి నర్సింహా, సుమన్, శ్రీనివాస్, సురేందర్, సామల కృష్ణయ్య, అశోక్, అరవింద్, ఆనంద్, ప్రదీప్ తదితరులున్నారు.





### దుర్గమాత పూజల్లో పాపిశెట్టి దంపతులు

దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని సుర సముద్రం కట్టపై కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ప్రముఖ సంఘ సేవకర్త పాపిశెట్టి శ్వేత రాము దంపతులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో పాపిశెట్టి కౌసల్య కుమారస్వామి, పాపిశెట్టి కళ్యాణి అరవింద్ మరియు కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు ముత్యాల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, గంజి వెంకటేష్, చెన్నం శెట్టి మల్లేష్, శ్రీకాంత్, కొప్పు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శరన్నవరాత్రి పూజలు

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లిలో దుర్గ మాత కమిటీ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో శనివారం అమ్మవారు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. అధ్యక్షులు గబ్బర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు దొడ్డ మల్లేష్, శివాజీ యాదవ్, శ్రీను, అరుణ్ కుమార్, మనీ యాదవ్, హరీష్, శివ, చింటూ, శివ యాదవ్ పాల్గొన్నారు.



## సుమిత్ర జూనియర్ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబురాలు

**అక్షర గళం, చేర్యాల, అక్టోబర్ 05:** స్థానిక చేర్యాల పట్టణంలోని సుమిత్ర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బేజాడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఈరోజు విద్యార్థులు కుల,మతాలకు అతీతంగా ఆటపాటలతో, ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తిరుపతి రెడ్డి , ఉపన్యాస కులు ,విద్యార్థులు పాల్గొనడం జరిగినది.



## కొత్త చట్టాల అమలుపై వర్క్‌షాపు

బండ్లగూడ, అక్టోబర్ 5 : కొత్త చట్టాల అమలుపై అవగాహన పొందడానికి వర్క్‌షాపులు ఎంతో దోహదపడతాయని తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ) జితేందర్ అన్నారు. నూతన క్రిమినల్ చట్టాల అమలుపై తెలంగాణ పోలీస్ అకాడమీలో శనివారం వర్క్‌షాపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. నూతన చట్టాలు జూలై1 నుంచి అమలులోకి వచ్చాయన్నారు. గడిచిన మూడు నెలలుగా కొత్త చట్టాల పురోగతిని సమీక్షించడం, సవాళ్లను గుర్తించడం కోసం ఒక్క రోజు వర్క్‌షాపును నిర్వహించామన్నారు. అనంతరం పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్ మాట్లాడుతూ.. తరచూగా ఇలాంటి వర్క్‌షాపులు నిర్వహించడం ద్వారా చట్టాలపై అవగాహన పెరుగుతుందన్నారు. చట్టాన్ని అమలు చేయడంలో న్యాయకత్వ పాత్ర, కొత్త చట్టాలు సంక్లిష్టంగా ఉంటాయని, వాటికి తగిన శిక్షణ లేకుండా అమలు చేయడం సవాలుగా ఉంటుందన్నారు. నూతన చట్టాల అమలులో తమ బృందాలకు సమర్థవంతమైన మార్గనిర్దేశం చేసేందుకు మంచి నిర్వాహకులు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐడీ శిఖా గోయల్, రాజస్థాన్ మాజీ డీజీపీ డీసీ జైన్, డీజీపీ ఇంటెలిజెన్స్ శివధర్‌రెడ్డి, సంజయ్‌కుమార్‌జైన్, స్టిఫెన్ రవీంద్ర, అవినాష్ మహంతి, తరుణ్‌జోషి, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

GHMC

## జీహెచ్ఎంసీకి కొత్తగా 125 మంది ఏఈఈలు

జీహెచ్ఎంసీలో ఇంజినీరింగ్ విభాగంలో మరింత బలోపేతం కానున్నది. రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు 146 మంది ఏఈఈలు కొత్తగా నియమాకం కాగా.. ఇందులో జీహెచ్ఎంసీకి 125 మంది ఏఈఈలు రిపోర్టు చేశారు. ఈ మేరకు వీరంతా సోమవారం జీహెచ్ఎంసీలో జాయిన్ రిపోర్టు ఇచ్చి ఆయా పదవిలో బాధ్యతలు చేపట్టనున్నారు.